
## కార్టూనిస్టు రాసిన కథ

### "మఛిలీ పాని"

పాకెట్లో ఉన్న చివరి ఖరీదైన నోట్లో వేసుకుంటూ పట్నాం వెంబడే కనపడేవరకూ దృష్టి సారించేను. ఎవరెక్కడో కనపడుతుంది వి.టి. వరకూ వెళ్ళే ఎలక్ట్రిక్ ట్రయిన్. బొంబాయి ప్రజల జీవితంలో ముఖ్యమైన క్రియ ఎలక్ట్రిక్ ట్రయిన్లో ఎక్కి దిగడం. నేను వడాలారోడ్ స్టేషన్నుంచి మసీదు వరకూ వెళ్ళాలి. బోల్డంత రష్గా ఉంటుంది ఎప్పుడూ, ఎల్లప్పుడూ ఈ హార్బర్ లైన్. కొత్తగా బొంబాయి వచ్చానేమో మొదట్లో చాలా విచిత్రంగా ఉండేది ఈ ఎలక్ట్రిక్ ట్రయిన్ సిస్టమ్. ఏ స్టేషన్లోనూ నిమిషం కూడా సరిగ్గా ఆపడు. అయినాసరే కొన్ని వందలమంది ఎక్కిదిగుతూ ఉంటారు ఆ కొద్ది క్షణాల్లో. ఏమాత్రం జారిపడినా జీవితాంతం హేండీకేప్డ్గానే బ్రతకాలి. డోర్ దగ్గర కనీసం పదిహేను మందుంటారు. ఇదిగో, నా ఆలోచనల్లోనే ట్రయిన్ బయ్యిమంటూ వచ్చేసింది. కనురెప్పపాటులో ఓ బోగీ గుమ్మం దగ్గర నుంచున్నాను. నా వెనకాల కొందరు లోపలికెళ్ళడానికి గెంటుతుంటే, ముందు కొందరు దిగడానికి గెంటుతున్నారు. ఎలా అయితేనే ట్రైన్లో ఓ కాలు పెట్టగల్గాను. ట్రైన్ మూవైపోయింది. అంతా క్రిక్కిరిసి ఉన్నారు. గాలి కూడా మనిషి మనిషికి మధ్య చోటు చేసుకోలేక పోతోంది. హఠాత్తుగా... జనాలు అటూ ఇటూ తప్పుకుంటూ ఒకడు నడవడానికి దారి ఇస్తున్నారు. ఇటువైపు ప్లాట్ఫామ్ వచ్చేస్తున్నట్టుంది కాటన్ గ్రీన్ దగ్గర. రాజుగారు వస్తుంటే ప్రజలు అడ్డుతప్పుకొంటున్నట్టుగా... ఇంత రష్లో...ఎవరికీ రాజ భోగం అనుకునేంతలో... చేపల వాసన... భయంకరంగా ముక్కుపుటాలను అదరగొట్టేసింది. వాడు ముప్పయిరెండు పళ్ళూ ఇకిలించేస్తూ "మఛిలీ పాని", "మఛిలీ పాని" అంటూ ముందుకొస్తున్నాడు. అందరూ గబగబా తప్పుకుంటూంటే వాడు దర్జాగా వెళ్ళిపోతున్నాడు. వాడి చేతుల్లో ఉన్న చేపల బుట్టలోంచి కారుతున్న నీళ్ళు...వాసన...ఆహా! ఏమి భాగ్యం... ఎలక్ట్రిక్ ట్రయిన్స్లోంచి రష్లో దూసుకుపోడానికి రాజమార్గం కోసం... ఏ మఛిలీ వాలా...ఉత్కేరియే... ఇదండీ వాడు చేసుకున్న అదృష్టం.

—'హెప్సోరవి'



మాయమైనట్టు వార్తలు కూడా వచ్చాయి.

ఈ ఘాతుకాలకి ముఖ్యకారకులు మూర్తిగారు, ఎస్.పి.గారు అని కొందరి అనుమానం.

ఇద్దరూ ప్రముఖులే, గభాల్న దాడి జరిపినా సాక్ష్యాధారాలు దొరక్కపోతే చాలా గొడవైపోతుంది. అందుకే చాలా రోజుల క్రితం నేను యాదయ్య పేరిట మూర్తిగారింట నౌకరుగా చేరాను.

నమ్మకంగా ఉంటూ ఎన్నో విషయాలు సేకరించాను. ఆ తరుణంలోనే నన్ను గంగ కలిసింది. అతని చరిత్ర చెప్పింది. తనకి సహాయపడమంది. తనూ నాకు సహాయం చేస్తానంది. నేను సరే అన్నాను.

అంతే! ఆనాటినుంచీ ఇద్దరం ఎక్కడో అక్కడ కలుస్తూండేవాళ్ళం. ఎన్నో విషయాలు మాట్లాడుకునే వాళ్ళం.

ఇంతలో మదన్ అన్న వ్యక్తి, తపతి ప్రేమలో పడ్డ విషయం తెలిసింది. మదన్ పుట్టుపూర్వోత్తరాలు సేకరించాం. అతను పక్కా విలన్!

అతని పూర్తిపేరు మదన్‌మోహన్ కుమార్. మదన్ అనీ మోహన్ అనీ కుమార్ అనీ అవకాశాన్ని, అవసరాన్నిబట్టి తన పేరు చెప్తూంటాడతను.

అతని దుర్మార్గానికి అమాయకురాలైన తపతి బలైపోతుందని ఎప్పుడు వాళ్ళిద్దరూ ఏకాంతంగా మాట్లాడుకోవాలనుకున్నా కృష్ణనే నా అసిస్టెంట్‌ని పంపి తపతిని భయపెట్టాను. అతను మదన్ కంటమాత్రం పడేవాడుకాదు.

ఒకరోజు తపతి మదన్ దగ్గరికి శాశ్వతంగా వెళ్ళిపోవాలని నిర్ణయించుకుని ఇల్లువదిలిపోయింది. నేను గమనించి అప్పటికప్పుడు కృష్ణని మదన్ ఇంటికి పంపి తపతిని గంగ దగ్గరకి చేర్చాను.

తపతి అక్కణ్ణించి బైటపడి మదన్ దగ్గరికి చేరింది. అయితే మదన్ లేనప్పుడు ఎవరో ఫోన్ చెయ్యడం వల్ల మదన్ ఎంత దుర్మార్గుడో, ఎన్ని ఘాతుకాలు చేశాడో గ్రహించింది. కుమార్ అన్న పేరు కూడా మదన్‌దే అనీ, తలోచోటా తలో పేరుతో వ్యవహరిస్తాడనీ తెలుసుకుంది. అయితే అతని దగ్గర బైటపడకుండా మామూలుగానే వుంది. అతను బైటకెళ్ళగానే ఏదో పోరాటం జరిగినట్టు సృష్టించి బంగారం వున్న బ్రీఫ్‌కేస్‌తో సహా అతి ప్రయాసతో బైటపడింది.

ఆమె దురదృష్టమో, అదృష్టమో ఆమె మళ్ళీ గంగ కంటపడింది. తపతి వచ్చినందుకు గంగ ఎంతో సంతోషించింది. మదన్ సంగతంతా తనకీ తెలుసంటూ చెప్పింది.

అప్పుడు తపతికి ఆమెలో కాస్త నమ్మకం ఏర్పడింది. ఇద్దరూ ఓ పార్కులో నిర్జీవ ప్రదేశంలో కూర్చుని మాట్లాడుకున్నారు.

ముసుగులో ఉన్న చిన్న ముసుగుతొలగించింది ఆమె రూపం చూసిన తపతి నిర్ఘాంత పోయింది.

ఆమె ముమ్మూర్తులా తనలాగే వుంది! అప్పుడు గుర్తొచ్చింది తపతికి ఆమె పాదాలూ చేతులూ బాగా పరిచయమైనవిగా ఉన్నట్టు.

అంటే అవ్వం తన పాదాలు, చేతులు! మరికాస్సేపు ఇద్దరూ మంచీ చెడు మాట్లాడుకున్నారు. తనతండ్రి మూర్తిగారన్న విషయం తప్ప మిగతా కథంతా చెప్పింది గంగ. తాను కొన్నాళ్ళు అక్కడుండి పగతీర్చుకుంటాననీ, అంత వరకు తన స్థానంలో తపతినుండమనీ బతిమాలింది గంగ.

జాలిపడిన తపతి సరే అంది. గంగనోట అనిల్ తననెంతగా ఆరాధిస్తున్నాడో కూడా తెలుసుకుంది. అంతే! గంగ రూపంలో మంత్రాలమ్మ్రి ఆవరణలో కెళ్ళిపోయింది.

మదన్ వచ్చేదారిలో, గంగ తపతి రూపంలో రోడ్డుమీద ఒంటరిగా వెళ్తున్నట్టు, ఓ ఆటో అతను ఆమెని లాక్కెళ్తున్నట్టూ, అనుకోకుండా మదన్ రక్షించినట్టు ఓ నాటకం ఆడింది.

ఆ ఆటోవాడూ, ఆమె కలిసి ఆడిన నాటకం అని గ్రహించని మదన్ ఆమెని రక్షించానని గర్వంగా ఇంటికి తీసికెళ్ళాడు. ఆనాడు వెళ్ళిపోయినందుకు మరికొన్ని కథలల్లింది గంగ.